GOVERNMENT OF ANDHRA PRADESH
A B S T R A C T

STATE ACTS – Telugu translation of certain State Acts – Publication of State Acts in the Andhra Pradesh Gazette Part IV-C-Extraordinary as Authoritative Text – Orders - issued.

- - - -

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

అధికార భాష – రాష్ట్ర చట్టములు – కొన్ని రాష్ట్ర చట్టముల తెలుగు అనువాదము – ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచిక భాగము 4-సీలో తెలుగులో ప్రాధికార పాఠముల ప్రచురణ – ఉత్తరువులు – జారీ.

న్యాయ(డి) శాఖ

జి.ఓ.యమ్.యస్.నెం. 44 **తేదీ: 21-09-2022.**

ఉత్తర్వు:

ఈ క్రింది అధిసూచనను ఇంగ్లీషు మరియు తెలుగు భాషలలో ఆంధ్రప్రదేశ్ గెజెటులో అసాధారణ సంచికలో ప్రచురించవలెను. ఈ అధిసూచనకు గల అనుబంధములో పేర్కొనిన రాష్ట్ర చట్టముల యొక్క తెలుగు అనువాదములను ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచిక భాగము 4-సీలో ప్రచురించవలెను.

అధిసూచన

ఈ అధిసూచనకు గల అనుబంధములో పేర్కొనిన రాష్ట్ర చట్టముల యొక్క తెలుగు అనువాదములు తెలుగులో ప్రాధికారిక పాఠములుగా భావింపబడుటకుగాను ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచికలో ప్రచురించుటకై ఆంధ్రప్రదేశ్ అధికార భాషల చట్టము, 1966 (1966లోని 9వ చట్టము) యొక్క 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఇందుమూలముగా ప్రాధికారము ఇచ్చుచున్నారు:

అనుబంధము

1. ఆంధ్రప్రదేశ్ వినియోజన చట్టము, 2022 (2022లోని 1వ చట్టము).
2. ఆంధ్రప్రదేశ్ వినియోజన (నెం.2) చట్టము, 2022 (2022లోని 2వ చట్టము).
3. ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి (సవరణ) చట్టము, 2022 (2022లోని 3వ చట్టము).
4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2022 (2022లోని 4వ చట్టము).
5. ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల (సవరణ) చట్టము, 2022 (2022లోని 5వ చట్టము).
6. ఆంధ్రప్రదేశ్ అల్పసంఖ్యాక వర్గాల అంతర్భాగ (ఆర్థిక వనరుల వ్యయము, కేటాయింపు మరియు వినియోగము) చట్టము, 2022 (2022లోని 6వ చట్టము).
7. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2022 (2022లోని 7వ చట్టము).
8. ఆంధ్రప్రదేశ్ అధికార భాషల (సవరణ) చట్టము, 2022 (2022లోని 8వ చట్టము).
9. ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2022 (2022లోని 9వ చట్టము).
10. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) చట్టము, 2022 (2022లోని 10వ చట్టము).

(ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారి ఉత్తర్వు మేరకు మరియు వారి పేరిట)

జి. సత్య ప్రభాకరరావు,
ప్రభుత్వ కార్యదర్శి,
న్యాయ, శాసన వ్యవహారములు
మరియు న్యాయపాలన, న్యాయశాఖ.

ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు, ముత్యాలంపాడు, విజయవాడ.

ఈ అధిసూచనను ప్రచురించవలసినదిగాను మరియు ఇది
ప్రచురించబడిన గెజెటు తేదీ, భాగమును, ప్రచురించబడిన
గెజెటు సంఖ్యను ఈ శాఖకు తెలుపవలసినదిగాను కోరడమైనది.

సమాచార మరియు పౌర సంబంధాలశాఖ కమీషనరు, రెండవ అంతస్థు,
ఎన్‌టిఆర్ పరిపాలనా భవనము, పండిట్ నెహ్రూ బస్టాండ్, విజయవాడ.
శాసనసభ కార్యదర్శి, వెలగపూడి, అమరావతి.
కార్యదర్శి, వయోజనాభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ, వెలగపూడి, అమరావతి.
ఎస్/సి

//ఉత్తర్వు మేరకు నకలు పంపడమైనది//

విభాగాధికారి